జగనన్నకు అడుగడుగునా జననీరాజనం


వేంపల్లె వద్ద ప్రజలకు అభివాదం చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

వేంపల్లె : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి వేంపల్లెలో అడుగడుగునా జననీరాజనాలు పలికారు. మూడు రోజులపాటు జిల్లా పర్యటనలో భాగంగా ఆయన వేంపల్లె బైపాస్‌రోడ్డు మార్గాన పులివెందులకు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో హనుమాన్ జంక్షన్ వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరిని ఆయన ఆప్యాయంగా పలకరిస్తూ కరచాలనం అందించారు. బైపాస్‌లోని ఫ్యామిలీ రెస్టారెంట్ వద్ద, రాజు కాలనీ వద్ద పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు, అభిమానులు హాజరై స్వాగతం పలికారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందరికి అభివాదం చేస్తూ ఎవరూ అధైర్యపడ కుండా ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. అనంతరం పులివెందులకు రోడ్డు మార్గాన బయ లుదేరి వెళ్లారు. మూడు రోజుల పాటు పులివెందు లలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశం కానున్నట్లు సమాచారం. ప్రభుత్వ లోపాలను ఎప్పటికప్పుడు ఎండకట్టేలా ప్రజల్లోనే ఉండేందుకు అందరూ సిద్ధం కావాలని సూచిస్తున్నట్లు సమాచారం.

వేములలో..

వేముల : వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వైఎస్సార్‌సీపీ నాయ కులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కడప నుంచి పులివెందులకు బయలుదేరిన వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దుగ్గన్నగారిపల్లె, కొత్తపల్లె, గొందిపల్లె, వేముల, జగనన్న కాలనీల వద్ద వైఎస్ జగన్‌కు బ్రహ్మరథం పట్టారు. ఆయా గ్రామాల వద్ద వైఎస్ జగన్ వాహనాన్ని నిలిపి కార్యకర్తలు, నాయకులను పేరుపేరునా పలకరించారు. దుగ్గన్నగారిపల్లె వద్ద స్కూలు విద్యార్థులతో ఆయన సెల్ఫీ దిగారు. అం దరి యోగక్షేమాలు తెలుసుకుంటూ అభివాదం చేస్తూ పులివెందులకు బయలుదేరి వెళ్లారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : కడప జిల్లా పర్యటనలో భాగంగా పులి వెందులకు వెలుతున్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి శనివారం వైఎస్సార్‌సీపీ నాయ కులు, కార్యకర్తలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. కడప విమానాశ్రమం నుంచి పులివెందు లకు రోడ్డు మార్గాన బయలుదేరిన మాజీ సీఎం జగన్‌ను పెండ్లిమర్రి మండలంలోని వైవీయూ క్రాస్ రోడ్డు, వెల్లటూరు, పెండ్లిమర్రి, నందిమండలం గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. మాజీ సీఎం నాయకులు, కార్యకర్తలను పలకరించి ప్రజలకు దారి పొడువున అభివాదం చేసుకుంటూ వెళ్లారు.

నల్లపురెడ్డిపల్లె పాఠశాలకు అందని పాఠ్యపుస్తకాలు


పాఠ్యపుస్తకాలు అందని నల్లపురెడ్డిపల్లె పాఠశాల

పులివెందుల రూరల్ : మండల పరిధి నల్లపురెడ్డి పల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు ఇప్పటికీ ప్రభుత్వం అందించిన పాఠ్యపుస్తకాలు రాకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగనన్న ప్రభుత్వంలో పాఠశాలలు ప్రారంభించిన 2, 3 రోజులకే 1 నుంచి 10వ తరగతి వరకు అన్ని పాఠ్యపుస్తకాలను అందు బాటులోకి తెచ్చి పాఠశాలలకు అందించారు. కానీ తెలుగుదేశం ప్రభుత్వం పాఠశాలలు తెరచి నెలరో జులు అవుతున్నా ఇప్పటికీ పాఠ్యపుస్తకాలు అందిం చలేదు. పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ అందకపో వడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు అందిం చాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఘనంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి


శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళుల ర్పిస్తున్న బీజేపీ నేతలు

వేంపల్లె : భారతదేశపు ఐక్యత కోసం పోరాడిన దేశ భక్తుడు, భారతీయ జనసంఘ్ పార్టీ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను వేంపల్లె భారతీయ జనతాపార్టీ నాయకులు ఘనం గా నిర్వహించారు. స్థానిక నాలుగురోడ్ల కూడలిలో శనివారం బీజేపీ నేతలు నివాళులు అర్పించారు. ఈ తరం యువతకి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఒక గొప్ప ఆదర్శప్రాయుడని తెలిపారు. కార్యక్రమంలో తదిత రులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

రేపు వైఎస్సార్ జయంతి వేడుకలు

కమలాపురం : పట్టణ పరిధిలోని కె.అప్పాయ పల్లెలో వెలసిన ఎయిమ్ ఫర్ సేవ కేంద్రంలో సోమవారం స్వర్గీయ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను నిర్వహిస్తు న్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉత్త మారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పీవీ కృ ష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఛాత్రాలయ విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేయడంతో పాటు అన్న దానం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, ఆర్టీసీ మాజీ చైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన తెలిపారు.

ఎమ్మార్పీ ధరలకే ఎరువులు విక్రయించాలి


ఎరువుల దుకాణాలను పరిశీలిస్తున్న అధికారులు

పులివెందుల రూరల్ : పట్టణంలోని ఎరువుల దుకాణాలను శనివారం గుంటూరుకు చెందిన అసిస్టెంట్ ఆఫ్ అగ్రికల్చర్ డైరెక్టర్ ప్రసాద్, ఎస్ఐ బాషాలు తనిఖీ చేశారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ఎరువుల దుకాణా లలో ఎరువులను, మందులను ఎమ్మార్పీ ధర లకంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రూ.2,52,486 స్టాక్‌కు నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం దుకాణాలలో మందులకు సంబం ధించిన రికార్డులను పరిశీలించారు. కార్య క్రమంలో వ్యవసాయ అధికారులు గోవర్ధన్, నాగలక్ష్మి, టెక్నికల్ ఏఓ సునీల్‌కుమార్‌రెడ్డి తది తరులు పాల్గొన్నారు.

రేబిస్ టీకాతో ఎంతో ఉపయోగం


పెంపుడు కుక్కలకు టీకాలు వేస్తున్న ఏడీ డాక్టర్ మునెయ్య

ఎర్రగుంట్ల : ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా శనివారం పట్టణంలోని పశుగణా భివృద్ధి ఆసుపత్రిలో పెంపుడు కుక్కలకు రేబిస్ టీకాలు వేసే కార్యక్రమాన్ని చేపట్టినట్లు పశు గణాభివృద్ధి సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ మునెయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్ వే యించుకోవడం వల్ల ఎంతో ఉపయోగకరమ న్నారు. వాటివల్ల ఇతరులకు ఎలాంటి ఆపద రాదని, అంతేకాక కుక్కలకు వ్యాధులు కూడా రావన్నారు. సుమారు 21 పెంపుడు కుక్కలకు టీకాలు వేశామన్నారు. ఆసుపత్రిలో వ్యాక్సిన్ అందుబాటులో ఉందని పెంపుడు కుక్కల యజమానులు వేయించుకోవచ్చన్నారు.

నేడు పెద్దకుడాలకు మాజీ సీఎం రాక

లింగాల : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదివారం లింగాల మండలం పెద్దకుడాల గ్రామానికి వస్తున్నట్లు పులివెం దుల ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది తెలి పారు. పెద్దకుడాల గ్రామానికి చెందిన వైఎస్సా ర్‌సీపీ మండల కన్వీనర్, మాజీ మండల అధ్య క్షుడు పెద్దమల్లు వెంకటసుబ్బారెడ్డి సతీమణి పెద్దమల్లు లక్ష్మీనరసమ్మ పదిరోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందింది. వారి కుటుం బాన్ని పరామర్శించేందుకు వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డి ఆదివారం మధ్యాహ్నం 3 గంటల ప్రాం తంలో పెద్దకుడాల గ్రామంలోని సుబ్బారెడ్డి ఇంటికి వస్తున్నట్లు వారు తెలిపారు.

తైక్వాండో పోటీల్లో ప్రతిభ

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక వైవీఎస్ మున్సి పల్ బాలికల హైస్కూల్ జవహర్‌బాల కేంద్రం విద్యార్థులు అంతర్జాతీయ తైక్వాండో పోటీల్లో ప్రతిభ కనపరచి బంగారు పతకాలు సాధిం చారు. నేపాల్ రాజధాని ఖాట్మండులో ఇటీవల ఇండో నేపాల్ అంతర్జాతీయ తైక్వాండో పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో అండర్–12 సబ్‌జూనియర్ 33 కిలోల బాలుర విభాగంలో ఎం.సుదీప్‌కుమార్ ప్రథమ స్థానం, సీనియర్ బాలుర 55 కిలోల విభాగంలో ఎస్.శివనాథ్ ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాలు సాధించారు.

ఎన్‌ఎంఎంఎస్‌కు ఎంపిక

పోరుమామిళ్ల : మండలంలోని వెంక టాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెం దిన భవ్యశ్రీ, జస్వంత్‌లు ఎన్ఎంఎంఎస్(నేష నల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ స్కీమ్ – 2023) పోటీ పరీక్షలో విజయం సాధించారు. జూన్ నెలలో వెలువడిన ఎన్ఎంఎంఎస్ ఫలి తాల్లో ఈ ఇద్దరు విద్యార్థులు ఎంపికయినారని ప్రధానోపాధ్యాయులు బాలఅంకిరెడ్డి శని వారం తెలిపారు. 8 వ తరగతిలో ఈ విద్యా ర్థులు పరీక్ష రాయగా ఫలితాలు ఇప్పుడు వెలు వడ్డాయని, ఎంపికయిన ఇద్దరు విద్యార్థులకు, 9,10, ఇంటర్ రెండు సంవత్సరాల్లో రూ.12 వేల వంతున రూ.48 వేల ఆర్థిక సాయం అం దుతుందన్నారు.

పేద ఖైదీలకు ఉచిత న్యాయం అందిస్తాం


ఖైదీల నుద్దేశించి మాట్లాడుతున్న జడ్జి ఎస్.భార్గవి

జమ్మలమడుగు రూరల్ : కేసులకు సంబంధించి నిరుపేద ఖైదీలకు ఉచిత న్యాయ సాయం అంది స్తామని జమ్మలమడుగు జూనియర్ సివిల్‌కోర్ట్ జడ్జి ఎస్.భార్గవి తెలిపారు. శనివారం పట్టణంలోని సబ్ జైల్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ జైలు జీవితం అనుభ వించి బయటకు వెళ్లిన ఖైదీలు సమాజంలో సత్ప్ర వర్తనగా మెలగాలని ఆమె సూచించారు. క్షణికావే శంలో చేసిన పొరపాట్ల వల్ల వారి కుటుంబాలు వీధిన పడుతాయన్నారు. ఏమైన సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆమె తెలిపారు. అనం తరం మోటార్ వెహికల్ చట్టాల గురించి వివరిం చారు. కార్యక్రమంలో సబ్‌జైల్ సూపరింటెండెంట్ విష్ణువర్ధన్‌రెడ్డి, న్యాయవాది సుబ్బారావు, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

జీవన వైవిధ్యంలో మొక్కల పాత్ర ఎంతో గొప్పది


మొక్కలు నాటుతున్న అధ్యాపకులు, విద్యార్థులు

వేంపల్లె : జీవన వైవిధ్యంలో మొక్కల పాత్ర ఎంతో గొప్పదని వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చెరసాల యోగాంజనేయులు తెలిపారు. ‘ఏక్ పెట్ మా కి నామ్ అభియాన్’ కార్యక్రమంలో భాగంగా శనివారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మొక్కల యొక్క ఆవశ్యకత అవి మానవ జీవన ఉత్తేజీతంలో బహుళ పాత్రను పోషి స్తాయన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ మొక్కలు మానవాళి విడుదల చేసే వ్యర్థ రసాయనాల్లో అధిక భాగమైన కార్బన్డ యాక్సైడ్‌ను స్వీకరించి మానవ మనుగడకు కావా ల్సిన ఆక్సిజన్‌ను ఇస్తాయని ఇది సృష్టిలో చాలా గొప్ప విషయమన్నారు. ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి పెంచి పర్యావరణ పరిరక్షణకు సహాయప డాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మల్లేశ్వరమ్మ, వృక్షశాస్త్ర అధ్యాపకుడు శ్రీకాంత్‌రెడ్డి, ఐకేసీ కోఆర్డినేటర్ సతీష్, అధ్యా పకులు పాల్గొన్నారు.

కార్మికులపై పని భారం తగ్గించాలి


మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న యూనియన్ నాయకులు

ప్రొద్దుటూరు : స్థానిక మున్సిపాలిటీల్లో పని చేస్తున్న కార్మికులపై పనిభారం తగ్గించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పి.సుబ్బరాయుడు కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రఘునాథరె డ్డికి ఏఐటీయూసీ నాయకులు శనివారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో పర్మినెంట్ సిబ్బంది 101, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది 350 మంది, కోవిడ్ కార్మికులు 93 మంది, నగర దీపికలు 25 మం ది మొత్తం 573 మంది పని చేస్తున్నారని తెలిపారు. రిటైర్డు అయిన వారి స్థానాల్లో కొత్తవారిని నియమిం చలేదని అధికారులు చెబుతున్నారన్నారు. గత ప్రభు త్వంలో కార్మికులను సచివాలయాలకు బదిలీ చేయడం జరిగిందన్నారు. చాలా మంది కార్మికులు సచివాలయల్లో అటెండెన్స్ వేసుకుని జారుకుంటు న్నారన్నారు. దీని వల్ల పనిచేసే కార్మికులపై భారం పెరిగిందని తెలిపారు. అధికారులు విచారణ చేసి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. 10 మంది మేస్త్రీలు డిప్యూటేషన్‌పై వెళ్లడంతో ఇబ్బందులు ఏర్ప డుతున్నాయన్నారు. సీనియర్లకు పదోన్నతి కల్పిం చాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు విజయనిర్మల, రవిప్రసాద్, బోదనం చిన్న ఓబులేసు, నిర్మల, ప్రమీల, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సహకార సంఘాలు చేయూత

ప్రొద్దుటూరు : స్థానిక సహకార శిక్షణ కేంద్రంలో శనివారం 102వ అంతర్జాతీయ సహకార దినో త్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జి.శ్రీనివాసరావు సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు సహకార సంఘాలు చేయూత అందిస్తున్నట్లు తెలిపారు. 2030 నాటికి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు అమలు చేయడానికి అన్ని సంస్థలు ప్రయత్నాలు చేయాలని పేర్కొ న్నారు. ఆహార భద్రతకు ప్రాధాన్యత ఇవ్వా లన్నారు. సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎ.రా మకృష్ణారెడ్డి మాట్లాడుతూ శిక్షణార్థులు సహకార సంఘాల్లో పని చేస్తున్న సిబ్బంది కనుక వివిధ అం శాల్లో నేర్చుకున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని విధి నిర్వహణలో ఉపయోగించి వృత్తి నైపుణ్యాన్ని పెం పొందించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో డీసీఎం అండ్ సీపీ విద్యార్థులు, సహకార శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

చాపాడు : స్థానిక అల్లాడుపల్లె రైతు సహకారం సం ఘం బ్యాంకు వద్ద అంతర్జాతీయ సహకార దినో త్సవం–2024 వేడుకలు నిర్వహించారు. బ్యాంకు ఎదుట రైతు సహకార సంఘం జెండాను సీఈఓ అంకయ్య ఎగుర వేశారు. అనంతరం ఈయన మాట్లాడుతూ.. వ్యవసాయం చేసుకునే రైతులకు అన్ని రకాలైన రుణాలు ఇస్తామన్నారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సహకార సంఘం బ్యాంకు అభివృద్ధికి సహకరించాలన్నారు. వ్యవసాయ చేసుకునే ప్రతి రైతు పంట రుణాలను పొందవచ్చన్నారు. ఇప్పటికే ఉన్న రైతులతోపాటు కొత్త రైతులు కూడా సహకార బ్యాంకులో సభ్యత్వం తీసుకుని రుణాలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్ర మంలో సహకార సంఘం బ్యాంకు సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన వైవీయూ రిజిస్ట్రార్

వైవీయూ : జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన లోతేటి శివశంకర్‌ను యోగివేమన విశ్వ విద్యాలయం ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. రఘు నాథరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా యోగివేమన విశ్వవి ద్యాలయం ప్రగతి గురించి వివరించారు. సందర్శిం చాలని కోరారు. కలెక్టర్ విశ్వవిద్యాలయంలో అంది స్తున్న కోర్సులు, విద్యార్థుల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. విశ్వవిద్యాలయాన్ని సంద ర్శిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాప కులు డాక్టర్ టి. సురేష్‌బాబు తదితరులు పాల్గొ న్నారు.

హెల్మెట్ ధరించి ప్రమాదాలను నివారించండి

కడప అర్బన్: జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మ న్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. శ్రీదేవి, జిల్లా న్యాయసేవాధికారసంస్థ సెక్రటరీ, జడ్జి ఎస్. బాబా ఫకృద్దీన్ సూచనల మేరకు ద్విచక్ర వాహనదారు లు హెల్మెట్ ధరించాలని కోర్టు సిబ్బంది, పోలీసు లు ర్యాలీ నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివా రణ అంశాల అవగాహనకు ర్యాలీని నిర్వహించా రు. ఈ ర్యాలీ గోకుల్ లాడ్జి నుంచి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ వరకు నిర్వహించారు. ఈకార్యక్ర మంలో కడప వన్‌టౌన్ సీఐ సి. భాస్కర్‌రెడ్డి, కోర్టు కానిస్టేబుళ్లు మహేష్, కిరణ్, ఇతర కానిస్టేబుళ్లు, పారా లీగల్ వాలంటీర్‌లు, సురేష్ సహాయం, శ్రీని వాసులు, ఈశ్వరయ్య, చిన్నగురవయ్య, లక్ష్మీ భవా నీ, కోర్టు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ఊరిస్తున్న మేఘాలు..


సాగుకు సిద్ధం చేస్తున్న రైతులు


వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతన్న

పులివెందుల రూరల్ : రోజురోజుకు ఆకాశంలో మేఘాలు ఊరిస్తున్నప్పటికీ వరుణదేవుడు కరుణిం చకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై 30 రోజులు గడుస్తున్న ప్పటికీ వరుణదేవుడు కరుణించకపోవడంతో పం టలు ఎండిపోతున్నాయని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చెరువుల్లో కూడా నీరు లేకపోవడంతో పంటలకు నీటి తడులు అందించలేని పరిస్థితి. గత 15 రోజుల క్రితం కురిసిన అడపదడప వర్షాలకు రైతులు నారుమ డులు వేసుకున్నారు. అయితే కొద్దిరోజులుగా వర్షాలు లేకపోవడంతో రైతులు దిగాలు చెందుతు న్నారు. ప్రతీరోజు సాయంత్రం ఆకాశంలో మబ్బులు ఏర్పడటం వర్షం వస్తుందని రైతులు ఆశగా ఎదురుచూడటం పరిపాటిగా మారింది. ఈ ఖరీఫ్‌లో పులివెందుల నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు వేల ఎకరాలలో పంటలు సాగు చేశారు. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుంచి లిం గాల కుడికాలువ, ఎడమ కాలువలకు నీరు రాకపో వడంతో రైతులు దిగాలు చెందుతున్నారు. వర్షాలు పడతాయనే ఉద్దేశంతో ఇప్పటికే రైతులు పంట పొలాల్లో తమ భూములను సిద్ధం చేసి ఉంచారు. వరుణదేవుడు కరుణించకపోతే రైతుల పరిస్థితి దయనీయంగా మారే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు. రెండు, మూడు రోజుల్లో వర్షాలు కురువకపోతే ఖరీఫ్ వరి సాగుపై ఆశలు వదులు కోక తప్పదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వరుణ దేవుడి కటాక్షం కోసం విరాట పర్వం


విరాట పర్వం చదువుతున్న వక్తలు

పులివెందుల టౌన్ : స్థానిక శ్రీ వేంకటరమణుడు ఆ లయంలో శనివారం వరుణదేవుడి కటాక్షం కోసం విరాట పర్వం పఠనం గావించారు. శ్రీమద్భాగవత ధర్మప్రచార సమితి ఆధ్వర్యంలో పలువురు వక్తలు విరాట పర్వం పఠనం వినిపించారు. విరాట పర్వం చదవడం వల్ల వరుణదేవుడి కటాక్షంతో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు బాగా పండుతాయని వారు తెలిపారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సం ఖ్యలో పాల్గొన్నారు.

అమ్మకోసం ఒక చెట్టు


మొక్కలు నాటుతున్న సీఐ

పులివెందుల టౌన్ : డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను శనివారం పులివెందులలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ పిలుపు మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు శశి భూషణ్‌రెడ్డి ఆధ్వర్యంలో అమ్మకోసం ఒక చెట్టు అనే కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో సీఐ బాలమద్దిలేటితో కలిసి మొక్కలను నాటారు. పర్యావరణ సమతుల్యత ప్రతి మానవుని బాధ్యతని తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక విభాగ కన్వీనర్ భానుప్రకాష్, కడప జిల్లా అధ్యక్షుడు ఎస్సీ మోర్చ కోడుమూర్తి శ్రీరా ములు, మండల అధ్యక్షుడు విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి సోయగాల మధ్య నల్లగొండువారిపల్లె


గ్రామం చుట్టూ ఉన్న పచ్చని పొలాలు, కొండలు

పులివెందుల రూరల్ : ప్రకృతి సోయగాల మధ్య నల్లగొండు వారిపల్లె గ్రామం పచ్చని అం దాలతో కలకలలాడుతోంది. గ్రామం నుంచి ఎటువైపు చూ సినా పచ్చని పొలాలు, అరటి తోటలు, కొండలు దర్శనమి స్తున్నాయి. పులివెందుల నుం చి నల్లపురెడ్డిపల్లె, నల్లగొండు వారిపల్లె మీదుగా వెళ్లే వాహన దారులు, ప్రయాణికులు ప్రకృ తి సోయగాల మధ్య గ్రామం ఎంతో పచ్చగా ఉందంటూ చ ర్చించుకుంటూ వెళుతున్నారు.

ఆర్టీఓ కార్యాలయం తనిఖీ


ఆర్టీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి

ప్రొద్దుటూరు క్రైం : స్థానిక ఆర్టీఓ కార్యాలయాన్ని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి శనివారం ఆక స్మిక తనిఖీ చేశారు. రవాణాశాఖలో జరుగుతున్న వాహనాల ఓనర్‌షిప్ ట్రాన్స్‌ఫర్, లైసెన్సు, ఎల్ఎల్ ఆర్‌ల జారీ తదితర వాటి గురించి ఆర్టీఓ మురళీధ ర్‌ను అడిగి తెలుసుకున్నారు. కార్యాలయానికి వచ్చే వాహనదారుల నుంచి ఇక్కడి అధికారులు డబ్బు అడుగుతున్నారా అని అక్కడున్న వారిని ఎమ్మెల్యే అడిగారు. రవాణాశాఖపై ఆర్టీఓ, ఎంవీఐలతో ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి చర్చించారు.

చౌకబియ్యం అక్రమ రవాణాపై కలెక్టర్ దృష్టి సారించాలి

ప్రొద్దుటూరు క్రైం : ప్రొద్దుటూరులో జరుగుతున్న చౌకబియ్యం అక్రమ రవాణాపై కొత్తగా బాధ్యతలు చేపట్టిన జిల్లా కలెక్టర్ శివశంకర్ దృష్టి సారించాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చౌక బియ్యం అక్రమ రవాణా గురించి గతంలో తహ సీల్దార్‌ను హెచ్చరించినా చర్యలు కనిపించలేద న్నారు. ప్రొద్దుటూరు నుంచి కర్ణాటక రాష్ట్రానికి బియ్యం అక్రమంగా రవాణా అవుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రేషన్ బియ్యాన్ని రహస్య ప్రాం తాల్లో నిల్వ చేసి తరలిస్తున్నారని పేర్కొన్నారు. కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంచి ఆలోచనతో పేదలకు ఒక్క రూపాయికే బియ్యం ఇస్తుంటే దళారులు వాటిని కొని బ్లాక్ మార్కెట్‌కు తరలిన్నారన్నారు. ఇందులో ప్రధాన సూత్రదారులెవరో రెవెన్యూ, పోలీసు అధికారులకు తెలుసునని చెప్పారు. అంద రికీ మాముళ్లు పోతున్నాయన్నారు.

వైవీయూ బీఈడీ, ఎంఈడీ పరీక్షల తనిఖీ


పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తున్న వైవీయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.రఘునాథరెడ్డి

వైవీయూ: యోగివే మన విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలలో జరుగుతున్న బీఈడీ, ఎంఈడీ 2, 4 సెమిస్టర్ పరీక్షలను వైవీయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. రఘునా థరెడ్డి తనిఖీ చేశారు. కడపలోని ఎస్వీ బీఈడీ కళాశాల, రాయచోటి రోడ్డులోని భారత్ బీఈడీ కళా శాల కేంద్రాన్ని తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో సౌకర్యాలను ఆయన పరిశీలిం చారు. కేంద్ర అబ్జర్వర్లు పరీక్షలను కేంద్రంలో ఉండి పర్యవేక్షించగా, విశ్వవిద్యా లయ హైపవర్ కమిటీ బృందాలు అన్ని కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లాలోని 15 కేంద్రాల్లో 3,143 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఆచార్య ఎస్. ఈశ్వర్ రెడ్డి తెలిపారు.

బాబు జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి

కడప ఎడ్యుకేషన్: బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌రామ్ అని పీఆర్ఎస్‌వైఎఫ్ రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్, జిల్లా కన్వీనర్ ఒరుగం టి నాగేంద్ర అన్నారు. బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా శనివారం కడప నగరంలోని బాబు జగ్జీవన్‌రామ్ సర్కిల్‌లో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయ కులు వేణ తదితరులు పాల్గొన్నారు.